**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.15-05-2020న శుక్రవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/8- పట్టణ ప్రణాళికా విభాగము నందు వన్ టౌన్ మరియు టు టౌన్ ఏరియాలకు రెండు అక్రమ ఆక్రమణల నిర్మూలన వాహనములపై 30 మంది కాంట్రాక్ట్ సిబ్బందిని 01-04-2019 నుండి 31-03-2020 వరకు నియమించుటకు అంచనా మొత్తం రూ.48,60,900/-లకు మంజూరు చేయుచూ స్థాయీ సంఘము వారు తమ తీర్మానం నెం.625 ది.19-02-2019న ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై ఇంజనీరు విభాగం వారు ఈ ప్రోక్యూర్ మెంట్ ద్వారా టెండర్స్ పిలిచి వ్యాన్-1 క్రింద 15 మంది కాంట్రాక్ట్ సిబ్బందిని సప్లై చేయుటకు /s రాఘవరాజు సెక్యూరిటి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున రూ.19,80,000/- లకు వ్యాన్ 2 క్రింద 15 మంది కాంట్రాక్ట్ సిబ్బందిని సప్లై చేయుటకు M/s. గుర్ఖాస్ సెక్యూరిటి సర్వీసెస్ వారి పేరున రూ.19,80,000/-లకు టెండర్స్ ఆమోదించి 12నెలల కాలానికి అగ్రిమెంట్స్ ఆమోదించి ది.15-10-2019న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు -1 గారి ద్వారా ఆమోదం లెటర్ జారీ చేసి వున్నారు.

సదరు కాంట్రాక్టు అగ్రిమెంట్స్ ప్రకారం పైన తెలిపిన కాంట్రాక్టరు M/s.రాఘవరాజు సెక్యూరిటి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి విజయవాడ నగర పాలక సంస్థ వారు డిశంబరు నెల 2019 కి పేతనాల క్రింద రూ.1,31,489/- లు (ఇన్కంటాక్సు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ క్రింద మినహాయించి) మరియు జనవరి నెల 2020 వేతనాల క్రింద రూ.1,42,523/-ల (ఇన్కంటాక్సు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ క్రింద మినహాయించి) చెల్లించబడినది. అయితే సదరు కాంట్రాక్టరు కాంట్రాక్ట్ వర్కర్స్ కి వేతనాలు ఇప్పటి వరకు చెల్లించియుండలేదు. కాంట్రాక్ట్ అగ్రిమెంట్ ప్రకారం వర్కర్స్ కి వేతనాలు చెల్లించనందున సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోనవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 గారికి ఈ కార్యాలయపు యు.ఓ.నోటు నెంబరు ఆర్.సి.జి4-104325/19, ది.27-02-2020 ద్వారా కోరియున్నప్పటికి వారు ఇప్పటి వరకు చర్యలు తీసుకోనియుండలేదు. వ్యాను-II కాంట్రాక్టరు గూర్ఖాస్ సెక్యురిటీస్ సర్వీసెస్ వారు ప్రతి నెల కాంట్రాక్ట్ వర్కర్స్ వేతనాలు చెల్లించుచునారు. M/s.రాఘవరాజు సెక్యూరిటీస్ సర్వీసెస్ వారు వర్కర్స్ కి వేతనాలు చెల్లించనందున ఫిబ్రవరి, మార్చి 2020 నెలలకు అడ్వాన్స్ డ్రా చేసి వేతనాలు చెల్లించబడినది. కావున వ్యాన్-1 కాంట్రాక్టర్ M/S రాఘవ రాజు సెక్యురిటీస్ సర్వీసెస్ వారు వర్కర్స్ కి డిశంబర్ 2019 నెల జనవరి 2020 నెల వేతనాలు వర్కర్స్ కి చెల్లించనందున సదరు నగదు రికవరీ చేసి విజయవాడ నగరపాలక సంస్థకు జమ చేయుటకు సదరు కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ను రద్దు పరచి కొత్తగా టెండర్స్ పిలుచుటకు ఇంజనీర్ విభాగం వారిని కోరుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ

మరియు విజయవాడ నగర అభివృద్ధిలో భాగంగా చేయు రోడ్డు విస్తరణ, అనధికార నిర్మాణముల తొలగింపు మరియు అనధికార పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు మొదలగు పట్టణ ప్రణాళికా విభాగము సంబంధిత పనులు నిర్వహించుటకుగాను 30 మంది కాంట్రాక్టు సిబ్బందిని మరియొక సంవత్సర కాలము పాటు కావలసివున్నది.

కావున ది.01-04-2020 నుండి 31-03-2021 వరకు 12 నెలల కాలానికి కాంట్రాక్టు పద్ధతిపై వ్యాన్-1 & 2 నందు పని చేయుటకు గాను 30 మంది సిబ్బందిని టెండర్ల ద్వారా సరఫరా పొందుటకు అగు అంచనా మొత్తము రూ.48,60,900/-లు మంజూరు కొరకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-104325/19)

2/9- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్ మరియు బహిరంగ స్టేడియములలో శుభ్రపరచుట, శానిటేషన్, మరియు మరుగుదొడ్లు శుభ్రపరచుటకు గాను శాశ్వత ఉద్యోగులు కొరత కారణంగా కావలసిన సిబ్బందిని సమకూర్చుకొనుటకు గాను 10 మందితో కూడిన రాజీవ్ స్విమ్మింగ్ పూల్ CMEY గ్రూప్ మరియు 10 మందితో కూడిన పండు యువజన సంఘం గ్రూప్ లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగర పాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. కావున ప్రస్తుతం మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడాప్రాంగణంలో పనిచేయుచున్నారు.

వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.12,000/- చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,40,000/- చొప్పున ఒక సవత్సరమునకు రూ.28,80,000/-లు బడ్జెట్ నందు ఆమోదము పొందడమైనది.

సదరు 10 మందితో కూడిన రాజీవ్ స్విమ్మింగ్ పూల్ CMEY గ్రూప్ మరియు 10 మందితో కూడిన పండు యువజన సంఘము రెండు CMEY గ్రూప్ వర్కర్లు 20 మందికి అగ్రిమెంటు కాల పరిమితి మార్చ్-2020 నాటికీ ముగియుచునందున వర్కర్ల అగ్రిమెంట్ కాలపరిమితి మరియొక సవత్సర కాలము అనగా ఏప్రిల్ -2020 నుండి మార్చి -2021 వరకు పొడిగించుచు వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ. 12,000/- చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,40,000/- చొప్పున ఒక సవత్సరమునకు అగు వ్యయము రూ. 28,80,000/-లు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.స్పోర్ట్స్-116044/2015)

3/10- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న జిమ్ లు, స్టేడియం లు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు 10 మంది జిమ్ కోచ్ లు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్ లు, ఒక యోగా కోచ్ మరియు ఒక హాకీ కోచ్ మొత్తం కలిపి 15 మంది కోచ్ లు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్నారు. వీరి ప్రస్తుత కాల పరిమితి డిసెంబర్, 2019 తో ముగిసి ఉన్నది.

కోచ్ లు అందరు ప్రస్తుతము తమ తమ గృహముల దగ్గరలో ఉన్నటువంటి సచివాలయం లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల కారణంగా టెండర్లు పిలుచుటకు కొంత జాప్యం ఉన్నందున, వీరి జీవనం కొరకు వ్యయము అవసరం ఉన్నందున వీరి యొక్క కాల పరిమితి నాలుగు నెలల పాటు అనగా జనవరి, 2020 నుండి ఏప్రిల్, 2020 వరకు పొడిగించవలసినదిగాను, అందులకు అగు వ్యయము కోచ్ ఒక్కొక్కరికి నెలకు రూ.8,000/-ల చొప్పున 15 మంది కోచ్ లకు నాలుగు నెల లకు అగు వ్యయము రూ.4,80,000/-లను మంజూరు చేయుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది. (ఆర్.సి.స్పోర్ట్స్-131379/2015)

4/11- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో అసిస్టెంట్ ఇంజనీర్ –I & II నీటి సరఫరా సెక్షన్ పరిదిలో 22 ఎలక్షన్ డివిజన్ల మరియు జక్కంపూడి కాలని పరిధిలో గల యు.జి.డి. మర్మతులు మరియు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| ఎ.ఇ –I వాటర్ సప్లై సెక్షన్ | - - | సెమి స్కిల్డ్ లేబరు | - | 08 |
| ఎ.ఇ –II వాటర్ సప్లై సెక్షన్ | - - | సెమి స్కిల్డ్ లేబరు | - | 06 |
| | - | **మొత్తము** | - | **14** |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఓ. నెం.ఆర్.టి. 88, తేది.07.02.2019 యం.ఎ.యు.డి. (జి.1) డిపార్టుమెంటు ద్వారా రాష్ట్రములో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం వాడుకలో వున్నా అన్ని అర్బన్ లోకల్ బాడిస్ లో గల ఆయా విభాగములలో పని చేయుచున్న వర్కర్లను సెమి స్కిల్డ్ వర్కర్లనుగా గుర్తిస్తూ వారి యొక్క వేతనమునుఒక్క నెలకు రూ.15,000.00 గా ఉత్తర్వులను జారి చేసియున్నారు.

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంట్ 31.05.2020 వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 14 మందిని, ది. 01-06-2020 వ తేది నుండి 31-05-2021 వ తేది వరకు అనగా 12 నెలలకు కాలం పాటు వినియోగించుకోనుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01.06.2020 నుండి 31.05.2021 | నిర్ణయించబడిన వేతనము రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | సెమి స్కిల్డ్ లేబరు | 14x12 నెలలు= 168 పని నెలలు | 15,000.00 (నెలకి) | 25,20,000.00 |
| | | | మొత్తము | 25,20,000.00 |
| | add కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5.00% | | | 1,26,000.00 |
| | add ఇ.యస్.ఐ @ 3.25% | | | 81,900.00 |
| | add ప్రావిడెంట్ ఫండ్ @ 13.00% | | | 3,27,600.00 |
| | | | | 30,55,500.00 |
| | | | | **30,56,000.00** |

కావున, సదరు పైన పేర్కొనబడిన విధముగా ది. 01-06-2020వ తేది నుండి 31-05-2021వ తేది వరకు వేతనము సెమి స్కిల్డ్ లేబర్ రూ.15,000/-లు చెల్లించుటకు అనుమతిని కోరుతూ, అంచనా వ్యయం రూ.30,56,000.00 మంజూరు చేయుటకు మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2020-21 బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6.-108778/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.15-05-2020**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.15-05-2020 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.15-05-2020 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన**

**స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/8 | ఆమోదించడమైనది. |
| 2/9 | ఆమోదించడమైనది. |
| 3/10 | ఆమోదించడమైనది. |
| 4/11 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.